## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

జాతీయ తెలుగు దిన పత్రిక






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 216 | మంగళవారం 11 ఆగస్టు 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# మోడీ వినాశనకర విధానాలకు ప్రతిఘటన తప్పదు

**రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో**

**స్తంభించిన ట్రాఫిక్ - నాయకులను అరెస్టు చేసిన పోలీసులు**

**వరంగల్ జిల్లా ఆగస్టు 10 (రన్ న్యూస్)** స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు,లేబర్ కోడ్స్ లాంటి వినాశనకర విధానాలతో రైతులను కార్మికులను అధోగతి పాలు చేస్తున్న మోడీ ప్రభుత్వానికి ప్రతిఘటన తప్పదని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్ పెద్దారపు రమేష్, జిల్లా కన్వీనర్లు చుక్క మొగిలి ఐ ఎన్ టీ యూ సి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుల్ల రమేష్ సోమిడి శ్రీనివాస్ రాచర్ల బాలరాజు చిర్ర సూరి సుధమల్ల భాస్కర్ వల్లందాస్ కుమార్, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి పాశం రవి యాదవ్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐసీసీటియు జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో పిలుపులో భాగంగా వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో చేపట్టారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దాంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఈ క్రమంలో పోలీసులు కలుగజేసుకొని రాస్తారోకో చేస్తున్న రైతు కార్మిక సంఘాల నాయకులను బలవంతంగా అరెస్టు చేసి ఆందోళనను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎస్కేయం జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు కార్మిక సంఘాల బాధ్యుడు గంగుల దయాకర్ అధ్యక్ష వర్గంగా జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదం పేరు చెప్పి ఆచరణలో అమెరికా లాంటి విదేశాలకు అనుకూలంగా విధానాల రూపకల్పన చేసి స్వదేశీ వ్యవసాయాన్ని రైతులను సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారని ఈ క్రమంలో రైతు ఆత్మహత్యలు పెరిగి పోతున్నాయని రైతులు వ్యవసాయాన్ని వదిలి కూలీలుగా కార్మికులుగా మారిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులతో పండిన పంటలకు సరైన మార్కెట్ సౌకర్యం లేక గిట్టుబాటు ధర రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టివేసే విధంగా 32 దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను చేసుకొని అక్కడి ఉత్పత్తులను మనదేశంలోకి అనుమతించడం దారుణం అన్నారు. అమెరికా లాంటి దేశంలో రైతులకు అనేక సబ్సిడీలు రాయితీలు అందించి ప్రోత్సహిస్తుంటే మనదేశంలో మాత్రం అందు విరుద్ధంగా ఉందన్నారు ఇలాంటి పరిస్థితుల్లో స్వేచ్ఛ రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని మద్దతు ధర రుణ విముక్తి చట్టం చేయాలని కేంద్ర విద్యుత్తు విత్తన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబరు కోడ్స్ ను తక్షణమే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను అమలు



చేయాలన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలని కోరారు. లేకపోతే రైతులు కార్మికులు ఐక్యంగా ప్రజలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు సింగతి సాంబయ్య నర్ర ప్రతాప్ నెట్టెం నారాయణ చుంచు జగదీశ్వర్ మాలోతు సాగర్ డి . రమేష్ ఓదెల రాజన్న బండి వెంకటేశ్వర్లు హంసల్ రెడ్డి బొల్లు ఎల్లయ్య ఎంఏ పాషా చుక్క శోభ పూలక్కా పిడి ఎస్ యు పృద్వి నర్సింగం బాబు రామస్వామి చిన్న రాజేందర్ ఐలయ్య ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ గణిపాక ఓదేలు అప్పనపుడి నరసయ్య నలివెల రవి సుమంత్ చారిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఉద్రిక్త వాతావరణం.

**పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ గద్దె కూల్చివేయడం దుర్మార్గం.**

**నర్సంపేటలో పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాటు చేసిన గద్దె కూల్చివేసిన ప్రదేశాన్ని సందర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.**

**విగ్రహ ఆవిష్కరణను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య.**

**ఈ కుట్ర వెనక కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్కు ఎర్రబెల్లి వార్నింగ్!..**



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** ఎన్ని ఆటంకాలు సృష్టించినా కచ్చితంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం ఆవిష్కరించి తీరుతాం.ఈ కుట్రలు చూస్తుంటే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పై కూడా మాకు అనుమానాలు వస్తున్నాయి తనను మానసికంగా ఎంత ఇబ్బంది పెట్టారో అర్థం ఆవుతుంది.విగ్రహం గద్దెను ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేయడం దారుణం.నర్సంపేట పట్టణంలో ఎన్ని విగ్రహాలు అనుమతితో పెట్టారు.?పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కార్యక్రమం ఉన్నందున తాత్కాలిక ఈ ధర్నాను విరామించుకున్నాం.2 రోజుల సమయం ఇస్తున్నాం ఆలోపు ఈ విగ్రహ గద్దెను కూల్చిన వారినీ శిక్షించకపోతో రాష్ట్రవ్యాప్తముగా,ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామ గ్రామన పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చెప్పడతాం. అని కాంగ్రెస్కు ఎర్రబెల్లి వార్నింగ్ ఇచ్చారు.

## కత్తి వెంకటస్వామి సతీమణి కత్తి భవానికి ఘనంగా నివాళి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** టిపిసిసి అధికార ప్రతినిధి ప్రొఫెసర్ కత్తి వెంకట స్వామి సతీమణి కత్తి భవాని గత పది రోజులకు పరమవదించగా నేడు దశదినకర్మ సందర్భంగా హైదరాబాదులోని వారి స్వగృహంలో భవాని చిత్రపటానికి పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య,గోప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ బిసి వెల్ఫేర్ జిల్లా ఉపాధ్యక్షులు సోల్తి సారయ్య డివిజన్ గోప అధ్యక్షులు రామ గోని సుధాకర్ వ్యాపారవేత్త కత్తి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నా నాయకులు ఎండి నిజాం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్రిక్తతల నడుమ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ప్రతిష్ఠ.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** ఉద్రిక్తతల నడుమ దివంగత నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది.అనంతరం వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కొబ్బరికాయ కొట్టి, విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ప్రజా సేవ చేసిన దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి స్మారకంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్మించినం.పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ గద్దె కూల్చివేయడం దుర్మార్గం అన్నారు.విగ్రహ ఆవిష్కరణను అడ్డుకోవడం ప్రయత్నించిన చివరికి గద్దెను కట్టి పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత పథకాలపై హైకోర్టు జడ్జి మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో బ్రహ్మారథం పడుతున్న ప్రజలు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.**ద హైకోర్ట్ లో ప్రభుత్వ ఉచిత పథకాల పై జడ్జ్ ఆవేదన...అందరం తప్పక వినాలని సోషల్ మీడియాలో వస్తున్న వీడియోకు తెలంగాణ ప్రజలు భ్రమరతం పడుతున్నారు.చేతిలో ఐ-ఫోన్ పట్టుకుని, పల్సర్ బైక్ మీద వచ్చి రేషన్ బియ్యం తీసుకెళ్తున్నారు...కూర్చుంటే డబ్బులు... నుంచుంటే డబ్బులు... ప్రజలకు పనిచేయాల్సిన అవసరం ఏంటి...కోటి పైన కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులా? రైతులకు పని చేసే కూలీలు లేక, బీహార్, చతిస్గడ్, మధ్య ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుండి కూలీలను తీసుకొచ్చి పనిచేయించుకునే దుస్థితి.ప్రభుత్వానికి 89000 కోట్లు ఉచిత పథకాలకే ఖర్చు పెడుతుంటే ఇక అప్పుల భారం మోసే రాష్ట్రానికి భవిష్యత్తు ఏది? అంటూ ఆయన ప్రసంగించిన ప్రసంగాన్ని విని ఇప్పటికైనా ఏ ప్రభుత్వంలో ఉన్న పెద్దలైన ఆలోచించాలని తెలిపారు.

## విద్యార్థి లోకం సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలి.

**పి.డి.ఎస్.యు.రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ, ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్.**




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** విద్య రంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై విద్యార్థులంతా సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్ లు పిలుపునిచ్చారు.సోమవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో "విద్యారంగంలో వస్తున్న మార్పులు-సమస్యలు-పరిష్కార మార్గాలపై "రాష్ట్రస్థాయి చర్చ గోష్టి సమావేశాలు" రెండు రోజులపాటు కొనసాగి నేడు ముగిశాయి. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబోలా అనిల్ లు మాట్లాడుతూ ప్రభుత్వాలకు పేద విద్యార్థుల చదువుల పట్ల, వారి భవిష్యత్ అభివృద్ధి పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దేశంలో పేపర్ లీకేజీ, ప్రైవేట్ విద్యా సంస్థల అధిక ఫీజులను, నిరుద్యోగ సమస్యను అరికట్టడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యం వలన తెలంగాణ రాష్ట్రంలో 9500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు నేటికీ విడుదలకు నోచుకోలేదన్నారు.దీంతో పేద విద్యార్థుల చదువులు పూర్తిగా సంక్షోభంలో పడ్డాయని, వారి భవిష్యత్ అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాని, రాష్ట్రానికి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, రాష్ట్రంలో 24 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత ఆలోచనలు విరమించుకోవాలని, రాష్ట్రంలోని ఒక్కొక్క యూనివర్సిటీకి 1000 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించి, ఖాళీగా ఉన్న టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులను రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఢిల్లీలో జెన్-జీ విద్యార్థులు నిర్వహించిన పోరాట తరహాలో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, బి. నరేందర్, ఎస్. రాకేష్, దీక్షిత, సహాయ కార్యదర్శులు డి. సురేష్, బుర్రా వీరభద్రం, బోయినపల్లి అజయ్, రాష్ట్ర కోశాధికారి అంగిడి కుమార్, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ పి. అనూష, రాష్ట్ర నాయకులు సీతారాం, మారుతి, నాగరాజ, దండు వినయ్, వెంకటేష్, మహేష్, కిరణ్, శ్రావణ్, హరీష్, శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారులకు ప్రభుత్వం అండగా మంత్రి పొంగులేటి.

**బాధిత కుటుంబాలకు భరోసా.. రక్తం, పెన్షన్‌తో పాటు ఇళ్ల సౌకర్యం కల్పిస్తాం.**



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులు, వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హనుమకొండలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.తలసేమియా బాధితులకు రక్తం అందించడంతో పాటు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పిస్తోందని తెలిపారు.హనుమకొండలో ఇప్పటికే సుమారు 235 మంది దరఖాస్తు చేసుకోగా, రాష్ట్రవ్యాప్తంగా 2 వేల మందికి పైగా ఈ సహాయం అందే అవకాశం ఉందన్నారు.తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేస్తున్న దాతలను మంత్రి అభినందించారు. అర్హులైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వ గృహ పథకాల ద్వారా ఇళ్లు కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, తలసేమియా బాధిత చిన్నారుల తల్లిదండ్రులు, రక్తదాతలు, అధికారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై కౌశిక్ రెడ్డి, పొన్నం మధ్య వాగ్వాదం.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** హనుకొండ జిల్లా కమలాపూర్‌లో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇళ్లను వదిలేస్తే నిధులు ఇచ్చి పూర్తి చేస్తున్నామని మంత్రి పొన్నం అనగా, కేసీఆర్ కట్టారని కౌశిక్ రెడ్డి బదులిచ్చారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.పోలీసులు బీఆర్ఎస్ శ్రేణులను బయటకు పంపించారు.గత ప్రభుత్వం అప్పుల వల్ల ఇబ్బందులు పడుతున్నామని మంత్రి పొంగులేటి అన్నారు. దీంతో సభా వేదికపైనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లేచి వాగ్వాదానికి దిగారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి





**హనుమకొండ జిల్లా/ కమలాపూర్, ఆగస్టు 10 (రన్ న్యూస్)** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించి, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పేదల సంక్షేమానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు.ఈసోమవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మూడు గ్రామాల్లో సుమారు 394 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వమని, పేదల కష్టాలు, బాధలు తీర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను చేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని పేర్కొన్నారు. సొంతిల్లు అనేది ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవానికి ప్రతీక అని మంత్రి అన్నారు. గతంలో వివిధ దశల్లో అసంపూర్తిగా మిగిలిపోయిన ఇళ్లను కూడా పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 35 వేల అసంపూర్తి ఇళ్లను పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఇల్లు ఎవరు నిర్మించారన్నది కాకుండా, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందాలన్నదే ప్రభుత్వ విధానమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లను, రెండో దశలో 2.5 లక్షల ఇళ్లను, ఇప్పటివరకు హైద్రాబాద్ తో కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను మంజూరు చేసేనట్లు మంత్రి తెలిపారు. అనంతరం మూడో, నాలుగో దశల్లోనూ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించే వరకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ పక్షపాతం చూపడం లేదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం, మంత్రుల నియోజకవర్గాలతో పాటు ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు కూడా అర్హత ఆధారంగా ఇళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. పేదోడు ఏ కులం, ఏ మతం, ఏ పార్టీకి చెందినవాడన్నది కాకుండా, అర్హతే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని దశలవారీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించి, నిబంధనల ప్రకారం తదుపరి విడత నిధులను విడుదల చేస్తామని తెలిపారు. కాంట్రాక్టర్ల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఇళ్ల రహదారులు, విద్యుత్ తదితర మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లతో పాటు అసంపూర్తిగా ఉన్న ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత అందించిన పరిస్థితికి భిన్నంగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు దశలవారీగా సుమారు 8 లక్షల ఇళ్లను మంజూరు చేసి పేదలకు అందించే దిశగా ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాబోయే దశల్లోనూ అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను మంజూరు చేస్తామని చెప్పారు. “ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇళ్లు. పేదల ముఖాల్లో సంతోషం చూడటమే ప్రభుత్వ లక్ష్యం” అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. కమలాపూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందుకుంటున్న లబ్ధిదారులందరికీ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ: ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రజలు, ప్రజాప్రతినిధులు చేస్తున్న సూచనలు, విజ్ఞప్తులను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రాంత సమగ్ర అభివృద్ధికి అందరి సహకారంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ ద్వారా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న లబ్ధిదారులందరికీ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహ గద్దె కూల్చివేత అమానుషం.

ప్రజల మనోభావాలతో చెలగాటమాడొద్దు.
రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతి కుమార్.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** దివంగత మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమ నాయకులు పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహ ఏర్పాటుకు నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎదురుగా నిర్మించిన గద్దెను కూల్చివేయడం అత్యంత బాధాకరం,అమానుషం.ప్రజా సేవ చేసిన నాయకుడి జ్ఞాపకార్థం ఏర్పాటు చేయాలనుకున్న విగ్రహ గద్దెను తొలగించడం ద్వారా ప్రజల మనోభావాలను దెబ్బతీయడం సరైన విధానం కాదు.తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో మెడికల్ కాలేజీలు జిల్లా కేంద్రాల్లోనే ఉన్నప్పటికీ, పెద్ది సుదర్శన్‌రెడ్డి గారి ప్రత్యేక చొరవతో,ఆనాటి ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ నాయకులు కేసీఆర్ తో ఉన్న సన్నిహిత సంబంధాలను ఉపయోగించి నర్సంపేట నియోజకవర్గానికి ప్రభుత్వ మెడికల్ కాలేజీని మంజూరు చేయించడంలో కీలక పాత్ర పోషించారు.అంతేకాకుండా భవన నిర్మాణం పూర్తిచేయించి,నేడు ఎంతోమంది పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేలా మార్గం సుగమం చేసిన నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి.అలాంటి ప్రజా నాయకుడి సేవలకు గుర్తుగా, ఆయన జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకోవడం సహజమైన విషయం. కానీ ఆ విగ్రహం కోసం నిర్మించిన గద్దెను అధికారుల అడ్డం పెట్టుకుని కూల్చివేయడం రాజకీయ కక్ష సాధింపులకు నిదర్శనంగా ప్రజలు భావించే పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు సేవ చేసిన నాయకుల జ్ఞాపకాలను గౌరవించడం ప్రజాస్వామ్య సంస్కృతిలో భాగం. భిన్న రాజకీయ అభిప్రాయాలు ఉండవచ్చు... ప్రభుత్వాలు మారవచ్చు... కానీ ప్రజా సేవ చేసిన వారి సేవలను, వారి జ్ఞాపకాలను అవమానించడం ఏ ప్రభుత్వానికీ, ఏ అధికార వ్యవస్థకూ తగదు.2018లో నర్సంపేట ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజలకు ప్రాతినిధ్యం వహించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట అభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రజలు ఎప్పటికీ మరచిపోరు.ఆయన సాధించిన అభివృద్ధి పనులు, ముఖ్యంగా మెడికల్ కాలేజీ వంటి ప్రజోపయోగ కార్యక్రమాలు ఆయన సేవలకు చిరస్థాయి గుర్తింపుగా నిలుస్తాయి.అధికారులను అడ్డం పెట్టుకుని అరాచకాలకు పాల్పడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు. ప్రజల ఆకాంక్షలను, స్థానికుల మనోభావాలను తక్కువ అంచనా వేయడం ఎవరికీ మంచిది కాదు.రాజకీయ కక్ష సాధింపులకు అధికార వ్యవస్థను ఉపయోగించుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.విగ్రహ గద్దె కూల్చివేతపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలి. ప్రజల మనోభావాలను గౌరవించి, గద్దెను



పునరుద్ధరించి, పెద్ది సుదర్శన్‌రెడ్డి జ్ఞాపకార్థం విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవిద్దాం... రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవకులను గౌరవిద్దాం... ప్రజల కోసం పనిచేసిన నాయకుల జ్ఞాపకాలను కాపాడుదాం. ప్రజల మనోభావాలతో చెలగాటమాడితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని నాడెం శాంతి కుమార్ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ బిఆర్ఎస్ నాయకులు అన్నారు.

## పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో నలుగురు అధికారులు ఎంత చెప్పినా పద్ధతి మార్చుకోవట్లేదు.

డిజిపి సివి ఆనంద్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** వీడియో కాన్ఫరెన్స్, టెలికాన్ఫరెన్స్‌లో చాలాసార్లు చెప్పి చూశాం.ఆ నలుగురు అధికారులు పద్ధతి మార్చుకోకపోతే తప్పకుండా చర్యలు తీసుకుంటాం మనీ డీజీపీ సీవీ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## - రోడ్లపై ఇసుక లారీలతో ఇబ్బందులు...

- ప్రజల పాణాలతో చెలగాటం.. ఇది నిలువెత్తు నిదర్శనం..



**- మంగపేట. ములుగు జిల్లా. ఆగస్టు. 10 ( రన్ న్యూస్ ) -** వందలాది ఇసుక లారీలు ఏటూరు నాగారం - సారపాక డబుల్ లైన్ ప్రధాన రహదారికి ఇరువైపులా లారీలను నిలపడంతో ఉదయం 7 గంటల నుంచి ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో వాహనదారులు . బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరమైతే 108 వాహనం కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలతో చెలగాటం గా మారి నిలువెత్తు నిదర్శనంగా మారింది. ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే భయంతో ప్రయాణం చేస్తున్నామని బాటసారు లు వాపోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జిల్లాలోని కొన్ని ఇసుక క్వారీల నుండి వందలాదిగా ఇసుక లారీలు రాత్రి. పగలు అనే తేడా లేకుండా లారీలు నడుస్తుండడంతో రోడ్డుపై ట్రాఫిక్ ఏర్పడినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇసుక దందా నడిపిస్తున్న రేజింగ్ కాంట్రాక్టర్లు లారీలకు సరిపోను పార్కింగ్ లు లేకుండా లారీలను ఇష్టారీతిగా రోడ్డుకు ఇరువైపులా నిలపడంతో ప్రధాన రహదారిపై వందలాదిగా వచ్చి పోయే వాహనాలకు పోవడానికి దారి లేక గంటల తరబడి ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించకపోవడంతోనే ప్రజలు ట్రాఫిక్ అవస్థలు పడుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా నిలుపుతున్న వందల లారీల ట్రాఫిక్ ను క్లియర్ చేయాలని కోరుతున్నారు...

## నెల్లికుదురు ఎస్సైగా విధుల్లో చేరిన గంగారపు కరుణాకర్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** నెల్లికుదురు లో సుదీర్ఘకాలం పనిచేసిన చిర్ర రమేష్ బాబు పెద్దగూడూరుకు బదిలీ. అలాగే ఇనుగుర్తి ఎస్సైగా కేసముద్రం-2ఎస్సై పని చేస్తున్న నరేష్ చేరిక.

## గూడూరు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రమేష్ బాబు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** ప్రజలకు చేరువగా ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ మంచి పేరు సంపాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అంటూ గూడూరు ప్రజా ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పెళ్లి చేసుకున్న రోజే ప్రేయసిని ఆమె తల్లిదండ్రులకే బేరం పెట్టిన ప్రియుడు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** నూజివీడు మండలం గొల్లపల్లికి చెందిన రాజేశ్వరిని ప్రేమించిన కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మల్లవల్లికి చెందిన మధు స్నేహితుల సమక్షంలో వీరవల్లి పోలీస్ స్టేషన్ లో రాజేశ్వరిని ప్రేమ వివాహం చేసుకున్న మధు.అదే రోజు రాజేశ్వరి తల్లికి ఫోన్ చేసిన మీ కూతురిని మీకు అప్పగించాలంటే 12 లక్షలు ఇవ్వాలని బేరం పెట్టిన మధు.తమ మీద ఎలాంటి కేసులు లేకుండా చేయాలని షరతు తన షరతులకు అంగీకరిస్తే మీ కూతురిని మీ ఇంటి ముందు దించుతామంటూ బేరసారాలు 6 లక్షల చెల్లించడానికి సిద్ధపడిన రాజేశ్వరి కుటుంబసభ్యులు అంటూ సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్న ఈ వార్తను చూసి అయినా అమ్మాయిలు ప్రేమలు, పెళ్లిళ్ల విషయంలో చాలా జాగ్రత్త గా ఉండాలని పలువురు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణలో రానున్న రెండు రోజులు వర్షాలు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** తెలంగాణలో రానున్న రెండు రోజులు వర్షాలు బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం వల్ల తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది.ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మంతో పాటు హైదరాబాద్ పరిసర జిల్లాల్లో సాయంత్రం వేళల్లో వానలు పడవచ్చని అంచనా వేసింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## పరకాలలో ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ విజయవంతం చేయాలి

అని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్ మరియు పరకాల నడికూడ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.నిర్వహించారు.ఈ నెల 16వ తేదీన పరకాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభను అత్యంత విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు బూత్ లెవెల్ నుంచి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి ప్రజలను పెద్ద ఎత్తున సభకు తరలించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.కమిట్‌మెంట్‌తో కూడిన బలమైన ఆర్గనైజేషన్‌తో ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో సమన్వయంతో పనిచేస్తే సభ చారిత్రాత్మక విజయాన్ని సాధిస్తుందని అన్నారు.సభ ఏర్పాట్లు ప్రజల రవాణా ప్రచార కార్యక్రమాలు బాధ్యతల కేటాయింపు తదితర అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు

# మావోయిస్టుల కంచుకోట ఖాళీ.. కర్రేగుట్టల్లో ఇక అభివృద్ధి జోరు!

తొలిసారి కర్రేగుట్టల్లో డీజీపీ సీవీ ఆనంద్ పర్యటన.. ప్రజల సమస్యలపై ఆరా
- భయానికి చెక్.. అభివృద్ధికి బాట
- 30 కిలోమీటర్ల రహదారి పరిశీలన
- ప్రజల సమస్యలు తెలుసుకున్న డీజీపీ
- పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి యోచన
- భద్రతతో పాటు అభివృద్ధిపైనా దృష్టి




**వెంకటాపురం, ఆగస్టు10(రన్ న్యూస్):** ఒకప్పుడు మావోయిస్టుల ప్రాబల్యంతో అభివృద్ధికి దూరంగా ఉన్న తెలంగాణ--ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రేగుట్టల ప్రాంతంలో పరిస్థితులు మారుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. మావోయిస్టుల ప్రభావం తగ్గడంతో రహదారులు, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వేగంగా చేపట్టేందుకు అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా సోమవారం కర్రేగుట్టల ప్రాంతంలో సీవీ ఆనంద్ పర్యటించారు. పామునూరు బేస్ క్యాంపునకు చేరుకున్న ఆయనకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం పరిసర ప్రాంతాలను పరిశీలించి, అక్కడి పరిస్థితులపై పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. కర్రేగుట్టల ప్రాంతంలో పామునూరు నుంచి చెలిమల, డోలి, తడపాల మీదుగా నిర్మిస్తున్న సుమారు 30 కిలోమీటర్ల రహదారి పనులను డీజీపీ పరిశీలించారు. రహదారి పూర్తయితే మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రజలు, అత్యవసర సేవలు సులభంగా చేరుకునే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. రహదారి పనుల నాణ్యతను పరిశీలించిన డీజీపీ.. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రహదారి నిర్మాణంతో పాటు ప్రాంతంలో అవసరమైన ఇతర మౌలిక వసతుల అభివృద్ధిపైనా దృష్టి పెట్టాలని సూచించారు. పర్యటన సందర్భంగా స్థానిక గ్రామస్థులతో డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలో భద్రతా పరిస్థితుల కారణంగా అనేక ప్రాంతాలకు ప్రభుత్వ సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేరలేకపోయాయని తెలిపారు. ప్రస్తుతం పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రకృతి అందాలకు ప్రసిద్ధి చెందిన కర్రేగుట్టల ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తామని డీజీపీ తెలిపారు. అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని పర్యాటక అభివృద్ధికి అనువైన ప్రాంతాలను గుర్తిస్తామని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మావోయిస్టుల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో భద్రతను పటిష్టం చేయడంతో పాటు ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం, పోలీసు శాఖ సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. డీజీపీ పర్యటన సందర్భంగా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులతో పాటు ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

# శంకరంబాడి సుందరాచారి జయంతికి అక్షర నీరాజనం

'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయంతో చిరస్మరణీయం
- చిన్ననాటి నుంచే కవితా ప్రస్థానం
- 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ'తో ఖ్యాతి
- ప్రపంచ తెలుగు మహాసభల్లో ఘన సత్కారం
- తెలుగు సాహితీ లోకానికి తీరని లోటు

**భద్రాచలం, ఆగస్టు 10(రన్ న్యూస్):** 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయ రచయిత, ప్రముఖ కవి శంకరంబాడి సుందరాచారి జయంతిని పురస్కరించుకుని తెలంగాణ సాహితి--భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో కవులు, రచయితలు ఘనంగా స్మృత్యంజలి ఘటించారు. తాతోలు దుర్గాచారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుందరాచారి సాహితీ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచారి 1914 ఆగస్టు 10న తిరుపతిలో కమలమ్మ, గోపాలాచారి దంపతులకు జన్మించారని తెలిపారు. తిరుపతి, మదనపల్లిలో విద్యాభ్యాసం పూర్తి చేసి ఆంధ్రపత్రిక కార్యాలయంలో ఉపసంపాదకుడిగా పనిచేశారని పేర్కొన్నారు. చిన్న వయసులోనే కవిత్వం ప్రారంభించిన ఆయన గేయాలు, బుర్రకథలు, నాటికలు, ఖండకావ్యాలు, కథలు, ఉపన్యాసాలు వంటి అనేక సాహితీ ప్రక్రియల్లో విశేష కృషి చేశారని తెలిపారు. సుందరాచారి రచించిన అనేక కావ్యాలు, ఖండకృతులు, నాటకాలు, ప్రబోధ రచనల్లో 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయం ఆయనకు చిరస్థాయిగా గుర్తింపు తెచ్చిందన్నారు. ఈ గేయం తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. 1975 ఏప్రిల్ 12న ప్రారంభమైన తొలి ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయాన్ని ఆలపించేందుకు టంగుటూరి సూర్యకుమారిని ఇంగ్లాండ్ నుంచి పిలిపించి పాడించారని తెలిపారు. ఆ సమయంలో గేయ రచయిత ఎవరో తెలుసుకునే ప్రయత్నంలో సభా నిర్వాహకులు దయనీయ స్థితిలో ఉన్న శంకరంబాడి సుందరాచారిని గుర్తించి వేదికపైకి తీసుకెళ్లి సత్కరించారని గుర్తుచేశారు. ప్రభుత్వం తరపున జీవితకాల గౌరవ వేతనం ప్రకటించారని తెలిపారు. సుందరాచారి చివరి రోజుల్లో ఆర్థిక ఇబ్బందులతో దుర్భర పరిస్థితులను ఎదుర్కొన్నారని, చివరి దశలో తన శిష్యుడు భాస్కర్ నాయుడు ఇంట్లో ఉంటూ అనారోగ్యంతో 1977 ఏప్రిల్ 8న తుదిశ్వాస విడిచారని తెలిపారు. 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గేయం తెలుగు ప్రజలు పాడుకున్నంతకాలం శంకరంబాడి సుందరాచారి చిరస్మరణీయుడిగా నిలిచిపోతారని కవులు, రచయితలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహితి--భద్రాచలం శాఖ పక్షాన శంకరంబాడి సుందరాచారికి ఘనంగా అక్షర నీరాజనాలు అర్పించారు.




కార్యక్రమంలో కవులు, రచయితలు, గాయకులు పాల్గొన్నారు.

## వరంగల్ నగరానికి కొత్త సొబగు.. కాకతీయ వైభవానికి సరికొత్త వెలుగు

రూ.6.20 కోట్లతో పునరుద్ధరించిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ ప్రారంభం
-- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హనుమకొండ, ఆగస్టు 10 (రన్ న్యూస్)** వరంగల్ నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడంతో పాటు పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా రూ.6.20 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యూజికల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మ్యూజికల్ ఫౌంటెన్, ప్రత్యేక లేజర్ షోను మంత్రి వీక్షించారు. కాకతీయుల చరిత్ర, పరిపాలనా వైభవం, కళలు, సంస్కృతి, శిల్పకళను వెలుగు, సంగీతం, దృశ్యాల సమ్మేళనంతో కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించిన తీరు ఆకట్టుకుంది. చరిత్ర పుస్తకాల్లో చదివే కాకతీయుల ఘనతను సజీవ దృశ్యాల రూపంలో సందర్శకులకు పరిచయం చేసేలా లేజర్ షోను రూపొందించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, కాకతీయుల ఘన చరిత్రకు ప్రతీకగా నిలిచిన వరంగల్ నగరంలో పర్యాటక, సాంస్కృతిక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. పునరుద్ధరించిన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ నగర ప్రజలకు సేదతీరే ఆహ్లాదకర ప్రదేశంగా, సందర్శకులకు చారిత్రక అనుభూతిని కలిగించే పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకుందని తెలిపారు. పునరుద్ధరణలో భాగంగా గార్డెన్ సుందరీకరణ, పచ్చదనం, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు మంత్రి వివరించారు. కాకతీయుల కళా వైభవం, నిర్మాణ నైపుణ్యం, సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు చేరవేసేలా ఇలాంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. వరంగల్ చారిత్రక, సాంస్కృతిక ప్రత్యేకతలను ప్రపంచానికి చాటడంతో పాటు పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా నగరంలోని పర్యాటక మౌలిక వసతులను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. చరిత్రను కాపాడుతూ ఆధునిక సదుపాయాలను జోడించడం ద్వారా వరంగల్‌ను ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులును వేగవంతం చెయ్యాలి

కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని కలిసి,
కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ బీజేపీ బృందం!



**వరంగల్ ఆగస్టు 10( రన్ న్యూస్)** వరంగల్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులును వేగవంతం చెయ్యాలని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని తెలంగాణ బీజేపీ బృందం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్–మామునూరు విమానాశ్రయ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక ఆమోదం తెలిపినందుకు గాను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో పాటు మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ ఆజ్మీరా సీతారామ్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు అదిలాబాద్ లోకసభ సభ్యులు గోడెం నగేష్,ప్రొఫెసర్ ఆజ్మీరా సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ మరియు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా వన్నాల వెంకటరమణ లతో కూడిన బీజేపీ నాయకుల బృందం న్యూఢిల్లీలో జోర్బాగ్ సాఫదారగంజ్ లోని కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యాలయంలో మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఒక అధికారిక లేఖ అందజేశారు. తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రజల దశాబ్దాల కాలం నాటి చిరకాల వాంఛ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చూపిన చొరవ, ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని సీతారామ్ నాయక్ పేర్కొన్నారు. తాను మహబూబాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో వరంగల్‌తో పాటు భద్రాద్రి కొత్తగూడెం ప్రాంతాల్లో విమానాశ్రయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని, ఆ కల నెరవేరుతుండటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని లేఖలో ఆజ్మీరా స్మరించుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన కొత్తలో కేంద్ర మంత్రితో జరిగిన భేటీని గుర్తుచేసుకుంటూ..రామ్మోహన్ నాయుడి నిరాడంబరత, అందుబాటులో ఉండే స్వభావం చురుకైన నాయకత్వం స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని వరంగల్ పర్యటనకు విచ్చేయాల్సిందిగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను బీజేపీ బృందం ఆహ్వానించింది. మామునూరు విమానాశ్రయ ప్రాజెక్టు శంకుస్థాపన లేదా అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,ఈ ప్రాంత ప్రజలను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి రాక తెలంగాణ ప్రాంత అభివృద్ధికి,కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలావుండగా అదిలాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి వెంటనే శ్రీకారం చుట్టాలని అదిలాబాద్ లోకసభ సభ్యులు గోడెం నగేష్ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను కోరారు. అలాగే మామునూరు విమానాశ్రయంలో భూములు కోల్పోయిన కుటుంబాలకు మరియు సమీప ప్రాంతం లోని ప్రజలకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకట రమణలి లు మంత్రి ని కోరారు. వీరి విజ్ఞప్తులను అంగీకరించి కేంద్ర మంత్రి పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులను బీజేపీ బృందం సత్కరించింది.

## భూమిలో దాచిన డబ్బులకు చెదలు.



**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** రాజస్థాన్‌లోని బలోత్రాకు చెందిన రైతు మంగీలాల్, ఒక ప్లాట్ అమ్మగా వచ్చిన రూ.5 లక్షలను దొంగల భయంతో నేలలో దాచి, ఆ స్థలాన్ని మరిచిపోయాడు. ఇటీవల తవ్వకాల్లో ఆ డబ్బు బయటపడగా, నోట్లకు చెదలు పట్టినట్లు గుర్తించాడు.సీరియల్ నంబర్లు స్పష్టంగా కనిపించకపోవడంతో వాటిని స్వీకరించడానికి బ్యాంక్ అధికారులు నిరాకరించారు. దీంతో ఆ రైతు దిక్కుతోచని స్థితిలో పడ్డాడు.

## రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం హనుమకొండలోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కల్వకుంట్ల కేటీఆర్ తన్నీరు హరీష్ రావు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లిలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కర్మ, సంస్మరణ సభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావులతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## సోమవారం ప్రత్యేక అలంకరణలో భక్త మార్కండేశ్వర స్వామి



**మార్కాపురం, ఆగస్టు 10: రన్ న్యూస్ ప్రతినిధి,** పట్టణంలోని శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన శ్రీ భక్త మార్కండేశ్వర స్వామివారిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణతో ఆలయ ప్రాంగణం భక్తి శోభతో కళకళలాడింది. సోమవారం కావడంతో ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భక్తులు తమ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సర్వమంగళాలు ప్రసాదించాలని శ్రీ భక్త మార్కండేశ్వర స్వామివారిని ప్రార్థించారు. స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. రన్ న్యూస్ ప్రతినిధి, మార్కాపురం

## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్, ఆగస్టు 10 (రన్ న్యూస్)** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం వరంగల్ భద్రభద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, ఎండోమెంట్ కమిషనర్ సునీత ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్ర మంత్రికి వేద పండితులు మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్ర కాళీ అమ్మవారిని మంత్రితో పాటు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , అధికారులు, తదితరులు ఉన్నారు.

# విలువలతో కూడిన రాజకీయం చేయడం బిఆర్ఎస్ నాయకులు నేర్చుకోవాలి. టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్.

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** విగ్రహాల ఏర్పాటుకు కావాల్సింది అనుమతులు... రాజకీయ హంగామాలు కాదు.. మీరు భూమి పూజ చేసిన స్థలం అసైన్డ్ భూమి ఉ ప్రైవేట్ భూమి అనేది సంబంధం లేకుండా రోడ్డుకు ఎంత దూరంలో విగ్రహాన్ని కట్టారు ? రాజకీయ డ్రామాలు,శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం సరైనది కాదు...నర్సంపేట ప్రశాంతతను దెబ్బతీయాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారు.బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసమే శవరాజకీయాలు. బీఆర్ఎస్ శ్రేణులు ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఎదురుగా వివాదాస్పద రీతిలో గద్దె నిర్మించి, నర్సంపేటలో శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తున్నారూ. ఉదాహరణకు వైయస్సార్ విగ్రహాన్ని చూసుకుంటే రోడ్డుకి ఎంత దూరంలో విగ్రహాన్ని కట్టారు.దాని చుట్టూ పార్క్ ఏర్పాటు చేసుకొని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని అనుమతులతో కట్టడం జరిగింది.మీరు కూడా అదే రీతిలో మున్సిపల్ నుండి అనుమతులు తీసుకొని..భూమిలో మధ్యలో కట్టుకొని పార్కును ఏర్పాటు చేసుకుంటే ఇంత రాద్ధాంతం జరిగేదా.భూమి ఇచ్చిది దాతయే కదా.రోడ్డుమీద కట్టమని దాత చెప్పాడ మీకు మిగిలిన భూమిని ఏం చేస్తారో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలి..?అంతేకాకుండా 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మీకు విగ్రహాలు ఎలా ఏర్పాటు చేయాలో కనీస సోయి లేదా.విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఎలా తీసుకోవాలో కనీస జ్ఞానం లేదా.నర్సంపేటలో విగ్రహాలు లేవా,విగ్రహాలకు అనుమతులు ఇచ్చిన దాఖలు లేవా.ఎందుకు ఇంత ఆగ మేఘాల మీద విగ్రహం కట్టారు.కనీస నియమ నిబంధనలైనా పాటించారా.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హార్ట్ స్ట్రోక్ వచ్చి ఆసుపత్రి పాలైతే రాజకీయాలను పక్కనపెట్టి ఆయన బ్రతకాలని ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి హైదరాబాద్ తరలించడం జరిగింది. అంతే కాకుండా ఉద్యమకారున్ని గౌరవించాలని సంకల్పంతో అధికారా లాంచనాలతో ఆయన అంత్యక్రియలను సైతం చేయడం జరిగింది.అలాంటి ప్రభుత్వం పై బురద చల్లడం సరైనది కాదు.ఆయన విగ్రహం పెట్టడానికి ఎందుకు అడ్డుపడతాము ఒకసారి ఆలోచించుకోండి. సాధారణ ప్రజలకైనా,మాజీ ప్రజాప్రతినిధులకైనా మున్సిపల్ చట్టాలు సమానంగా వర్తిస్తాయి..అనుమతి లేకుండా రాత్రికి రాత్రే గద్దె నిర్మిస్తే అధికారులు చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. సిగ్గు లేకుండా శవరాజకీయాలు చేయడం సరైనది కాదు.



నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్న అధికారులపై దౌర్జన్యాలు చేయడం, నర్సంపేటలో అనవసరంగా ఉద్రిక్తతలు సృష్టించడం సరైనది కాదు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుంది.

## రిజర్వేషన్లతో పదవులు.. ఆదివాసీ దినోత్సవానికి దూరమా?

ముళ్లకిరీటమైన పీఠాలు.. కన్నతల్లిని మరిచిన ప్రజాప్రతినిధులు!




**వాజేడు, ఆగస్టు 10 (రన్ న్యూస్):ఆగస్టు 9** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం.. గిరిజన హక్కులు, ఆత్మగౌరవం, అస్తిత్వ పోరాటానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే రోజు. అయితే గిరిజనుల ఓట్లతో, ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా రాజకీయ పదవులు పొందిన కొందరు ప్రజాప్రతినిధులు ఈ వేడుకలకు దూరంగా ఉండటం గిరిజన సమాజంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఎన్నికల సమయంలో గిరిజనుల ఓట్ల కోసం వారితో మమేకమయ్యే నాయకులు.. అధికారం దక్కిన తర్వాత అదే గిరిజన సమాజం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఆదివాసీ దినోత్సవాన్ని విస్మరించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. హక్కుల ఫలం అనుభవిస్తూ.. మూలాలను మరిచారా? గిరిజనుల హక్కుల కోసం తరతరాలుగా సాగిన పోరాటాల ఫలితంగా రాజ్యాంగ పరిరక్షణలు, ఎస్టీ రిజర్వేషన్లు లభించాయి. ఆ రిజర్వేషన్ల ద్వారా రాజకీయ ప్రాతినిధ్యం, అధికార పదవులు పొందిన వారు.. తమ రాజకీయ ఎదుగుదలకు తోడ్పడిన గిరిజన సమాజం పట్ల బాధ్యతను కూడా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఆదివాసీ దినోత్సవం ఒక సాధారణ వేడుక కాదని, గిరిజనుల అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే ముఖ్యమైన సందర్భమని పేర్కొంటున్నారు. పదవులు తాత్కాలికం.. ప్రజల ఆత్మగౌరవం శాశ్వతం రాజకీయ పదవులు ఐదేళ్లకోసారి మారవచ్చు. కానీ తమను ఎన్నుకున్న ప్రజలతో ఉన్న అనుబంధం, వారి హక్కుల పట్ల బాధ్యత మాత్రం శాశ్వతంగా ఉండాలని గిరిజన వర్గాలు కోరుతున్నాయి. గిరిజనుల ఓట్లతో గెలిచి, అదే సమాజానికి సంబంధించిన ముఖ్యమైన దినోత్సవానికి దూరంగా ఉండటం పట్ల ప్రజాప్రతినిధులు ఆత్మపరిశీలన చేసుకోవాలని అంటున్నారు. ఇప్పటికైనా బాధ్యత గుర్తించాలి అధికారం కేవలం పదవులు అనుభవించేందుకు మాత్రమే కాకుండా.. గిరిజనుల హక్కులు, విద్య, వైద్యం, ఉపాధి, భూమి, అటవీ హక్కులు, సంస్కృతి పరిరక్షణ కోసం పనిచేయాల్సిన బాధ్యతను కూడా ఇస్తుందని గిరిజన సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన సమాజం కోసం నిలిచిన అమరవీరుల త్యాగాలను, హక్కుల కోసం సాగిన పోరాటాలను స్మరించుకోవడంతో పాటు.. భవిష్యత్ తరాల హక్కుల కోసం ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరుతున్నారు

## రెడ్డి జాగృతి అభ్యున్నతి కార్యక్రమాల్లో భాగంగా ఢిల్లీ పర్యటనలో ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 10.** రెడ్డి జాగృతి అభ్యున్నతి కార్యక్రమాలలో భాగంగా ఢిల్లీ పర్యటనకు వెళ్లిన విషయం మీకు తెలిసిందే. ప్రముఖుల ఆహ్వానం మేరకు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులను కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులను కూడా కలిసి మన సమస్యలు, డిమాండ్ల గురించి వివరించడం జరిగింది.ఈ క్రమంలో డి.కె. అరుణ,కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,సుప్రియా సూలే ,మిథున్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,వేం నరేందర్ రెడ్డి ,రఘురామ్ రెడ్డి తదితర రాష్ట్రాల పార్లమెంట్ సభ్యులను కలిసి ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ మరియు ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ మనకు ఎంత అవసరమో వివరించడం జరిగింది.ఆర్థికంగా వెనుకబడిన అగ్రకుల కుటుంబాల సమస్యలను గుర్తించి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ ఒక సమర్థవంతమైన వేదికగా ఉపయోగపడుతుందని వారికి వివరించాం. అలాగే ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశాం.మనము ప్రస్తావించిన అంశాలపై వారు కూడా ఎంతో ముఖ్యమైన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే "మీరు చెప్పిన అంశాలను కచ్చితంగా పార్లమెంట్‌లో ప్రస్తావిస్తాము" అని హామీ ఇవ్వడంతో పాటు, తదుపరి దశలో మనం చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా వారు సూచనలు చేశారు.రెడ్డి జాగృతి తీసుకున్న ఈ అంశం కేవలం ఒక వర్గానికే కాకుండా, ఆర్థికంగా వెనుకబడిన అర్హులైన కుటుంబాలందరికీ ఉపయోగపడే అంశమని వారు పేర్కొంటూ, ఈ కార్యక్రమానికి తమ పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు.మన హక్కుల కోసం, మన భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం రెడ్డి జాగృతి నిరంతరం కృషి చేస్తుందని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డి తెలిపారు.

# రామమందిర పూజారులకు కొత్త డ్రెస్ కోడ్

అయోధ్య రామమందిర పూజారుల వస్త్రధారణలో మార్పులు చేశారు. ఇకపై రామమందిర గర్భగుడిలోకి ప్రవేశించే సమయంలో పూజారులు రామానందాచార్య సంప్రదాయం ప్రకారం కుట్టని పసుపు రంగు వస్త్రాలను ధరించనున్నారు. ముఖ్యంగా సిల్క్‌తో తయారైన కుట్టని ఉత్తరీయాన్ని ధరించాలని నిర్ణయించారు. చలికాలంలో కూడా ఇదే తరహా కుట్టని ఉన్ని వస్త్రాలను ఉపయోగించనున్నారు. రామమందిరంలో ప్రాణ ప్రతిష్ఠ అనంతరం పూజారులు చౌబందీ (కుర్తా) ధరించే విధానం అమల్లో ఉంది. తాజాగా పూజా వ్యవస్థను రామానందాచార్య సంప్రదాయం, ప్రాచీన వైష్ణవ ఆచారాలకు అనుగుణంగా రూపొందించేందుకు నిబంధనల్లో మార్పులు చేస్తున్నారు. ఆలయంలో పూజా కార్యక్రమాలకు శాశ్వతమైన, క్రమబద్ధమైన విధానాన్ని తీసుకురావడమే లక్ష్యంగా ఆ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**పూజారులకు ప్రత్యేక నియమావళి**

సోమవారం జరిగిన శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు మతపరమైన కమిటీ సమావేశంలో పూజారులకు సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగింది. పూజారుల నియామకం, వారి ఆచరణ, రోజువారీ విధులు, పూజా విధానం, భగవంతుడి అలంకరణ, నైవేద్యం, హారతి, ఇతర ధార్మిక కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక నియమావళిని రూపొందిస్తున్నారు. ఇప్పటివరకు అమల్లో ఉన్న విధానాలను సమీక్షించి ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా వాటిని మరింత స్పష్టంగా రూపొందించనున్నారు. ఇందుకోసం నియమావళి ముసాయిదాపై కమిటీ సభ్యులు చర్చించారు. త్వరలోనే ఆ నిబంధనలను ఖరారు చేసి రామమందిరంలోని నిత్యపూజా కార్యక్రమాల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. పూజారుల వస్త్రధారణపై కమిటీ సభ్యుడు రాజ్?కుమార్ దాస్ కీలక వివరాలు వెల్లడించారు. పూజారులంతా సిల్క్‌తో తయారైన కుట్టని ఉత్తరీయాన్ని ధరించనున్నట్లు తెలిపారు. శీతాకాలంలో కూడా అదే విధానాన్ని అనుసరిస్తూ కుట్టని ఉన్ని వస్త్రాలను ధరిస్తారని చెప్పారు.

**ఆలయ నిర్వహణపై చర్చ**

అదే సమయంలో రామమందిర నిర్వహణకు సంబంధించి కూడా మతపరమైన కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఆలయ నిర్వహణకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)ను నియమించాల్సిన అవసరం లేదని మతపరమైన కమిటీ సభ్యుడు మహంత్ మిథిలేశ్ నందినీ శరణ్ అభిప్రాయపడ్డారు. అయితే ప్రభుత్వం లేదా ట్రస్ట్? అటువంటి నియామకం చేస్తే తాను వ్యతిరేకించబోనని స్పష్టం చేశారు. ఆలయాల నిర్వహణలో ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రాధాన్యం ఉండాలని ఆయన అన్నారు. ఆలయాలు, మఠాలు, ఆశ్రమాల సంప్రదాయాలతో అనుబంధం ఉన్నవారికి నిర్వహణలో ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పరిపాలనా సామర్థ్యం ఉన్న వ్యక్తి ఆలయాన్ని నిర్వహించగలిగినా ఆయన దృష్టి పూర్తిగా పరిపాలనా వ్యవస్థపైనే ఉండే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. దేశంలోని పలు ప్రముఖ ఆలయాల నిర్వహణ సీఈవోల ఆధ్వర్యంలో కొనసాగుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే రామమందిరం వంటి పవిత్ర క్షేత్రాల్లో ఆధ్యాత్మిక సంప్రదాయాలు, పూజా విధానాలకు తగిన ప్రాధాన్యం ఉండాలని స్పష్టం చేశారు. ఇక అయోధ్య రామమందిరంలో ఆగస్టు 15 నుంచి 12 రోజుల పాటు ఝూలనోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ ఉత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నూతనంగా ఏర్పాటు చేసిన మతపరమైన కమిటీ సభ్యులు ఇప్పటికే తొలి సమావేశంలో చర్చించారు. ఉత్సవం తొలి రోజు ఉత్తర ద్వారం నుంచి రామ్?లల్లా ఉత్సవ విగ్రహంతో పల్లకి యాత్ర నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన ద్వారం ముందు నుంచి ఆ యాత్ర కొనసాగి ప్రాకార ప్రాంతం, ఆలయ పరిసరాల మీదుగా కుబేర్ టీలా వరకు చేరుకోనుంది. అక్కడ సుమారు రెండు గంటల పాటు ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమాలు పూర్తైన తర్వాత ఉత్సవ విగ్రహాన్ని తిరిగి గర్భగుడికి తీసుకురానున్నారు. అనంతరం రామ్?లల్లాను బంగారు అలంకరణతో కూడిన వెండి ఉయ్యాలలో ఆశీనులను చేయనున్నారు. ఝూలనోత్సవం తొలి రోజు రామ్?లల్లా ప్రాచీన కుబేర్ టీలా వద్ద ఝూలాలో ఆశీనులై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం శృంగార హారతి అనంతరం స్వామివారిని ఝూలాలో ఉంచనున్నారు. మధ్యాహ్నం భోగ సమర్పణ సమయంలో కొద్దిసేపు తెరను మూసివేస్తారు. అనంతరం భక్తులకు మళ్లీ ఝూలాలో స్వామి వారి దర్శ కల్పించనున్నారు.

## తెలుగు అమ్మాయిలతో స్కెచ్..

ఢిల్లీ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మూడు మోసపూరిత కాల్ సెంటర్లపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. బజాజ్ ఫైనాన్స్ పేరుతో రుణాలు ఇస్తామని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న ఈ ముఠాకు సంబంధించి 22 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 21 మంది తెలుగు యువతులు, ఒక బ్యాంకు ఖాతాదారుడు ఉన్నారు. గత 18 నెలలుగా ఈ ముఠా చురుకుగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బజాజ్ ఫైనాన్స్ ప్రతినిధులుగా ఫోన్లు చేసి, ఆకర్షణీయమైన రుణాలను ఆమోదించినట్లు నమ్మించేవారు. ఆ తర్వాత ప్రాసెసింగ్ ఫీజులు, వెరిఫికేషన్ చార్జీలు, డాక్యుమెంటేషన్, ఇన్సూరెన్స్ వంటి పేర్లతో బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసేవారు. ఈ మోసాలకు పాల్పడేందుకు నిర్వాహకులు ప్రత్యేకంగా తెలుగు మాట్లాడే యువతులనే నియమించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తెలంగాణలోని జగిత్యాల జిల్లా కోరుట్ల, హైదరాబాద్‌లోని సైదాబాద్, బోరబండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల నుంచి యువతులను టెలీకాలర్లుగా రిక్రూట్ చేసుకున్నారు. లలిత్ సింగ్, కుల్దీప్ సింగ్, అనిల్ అనే ముగ్గురు వ్యక్తులు ఢిల్లీలోని శివ మార్కెట్ కేంద్రంగా ఈ కాల్ సెంటర్లను నడిపిస్తున్నారని, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ముఠాకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 22 సైబర్ క్రైమ్ కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఆపరేషన్ సందర్భంగా 23 మొబైల్ ఫోన్లు, రెండు బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన యువతుల వయసు 20 నుంచి 42 ఏళ్ల మధ్య ఉంది. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం గాలింపు ముమ్మరం చేశామని, మనీ ట్రయల్‌పై దృష్టి సారించి మోసం పూర్తి స్థాయిని అంచనా వేస్తున్నామని పోలీసులు తెలిపారు.జ

## గందరగోళం సృష్టించడమే ఆయన లక్ష్యం

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత 15 రోజులుగా పార్లమెంటుకు ఉద్దేశపూర్వకంగా అంతరాయం కలిగిస్తూ, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాహుల్? గాంధీ డిమాండ్‌ను అంగీకరించి, నీట్ పేపర్ లీక్ అంశంపై పార్లమెంటులో చర్చించడానికి ప్రభుత్వం ఒప్పుకుందని, కానీ ఆయన పదేపదే మాట మారుస్తూనే ఉన్నారని ఎద్దేవా చేశారు. "రాహుల్ గాంధీ పార్లమెంటులో, జాతీయ చర్చలోనూ రోజూ తన వాదనలను మారుస్తూనే ఉన్నారు. చర్చలు జరపడం కాదు, గందరగోళం సృష్టించడమే ఆయన లక్ష్యం. పార్లమెంటు సమావేశాలు ప్రారంభంలో ఆయన నీట్?పై చర్చ జరపాలని డిమాండ్ చేశారు. మేము దానికి అంగీకరించినప్పుడు ఆయన ఆ విషయాన్ని రామ మందిర్ ట్రస్ట్ వైపు మళ్లించారు. ఆ తర్వాత, జంతర్ మంతర్ వద్ద జరిగిన ఘటనపై హోం మంత్రి ఒక ప్రకటన చేయాలని పట్టుబట్టారు. ముఖ్యంగా, సభ సజావుగా పనిచేయకుండా అడ్డుకోవడమే ఆయన ఉద్దేశం. సభ పనిచేయడం ఆయనకు ఇష్టం లేదు. అందుకే గత 15 రోజులుగా సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తూనే, ఒకవైపు జంతర్ మంతర్ విషయంపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు మీరు ూ×= అంశంపై చర్చను కోరారు. దానిపై సమగ్రమైన చర్చ కూడా జరిగింది. కానీ మేము సమాధానం ఇచ్చే సమయానికి మీరు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ధరల పెరుగుదలపై చర్చను కోరారు. మేము దానిపై చర్చను చేపట్టాము. ప్రభుత్వం సమాధానం ఇస్తున్నప్పుడు, సభలో కూర్చుని వినే ధైర్యం కూడా కాంగ్రెస్ పార్టీకి లేకుండా పోయింది. ఇదే వారి చరిత్ర, ఇదే వారి రికార్డు. అందుకే, వారు చర్చ కోరిన ఏ రాజకీయ అంశంపై అయినా సరే చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. రాహుల్ గాంధీని మరోసారి సభకు రావాలని సవాలు చేస్తున్నాను. మేము చర్చకు సిద్ధంగా ఉన్నాం. మీకు తగిన సమాధానం లభిస్తుంది. అలాగే, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. జంతర్ మంతర్ వద్ద ఎలాంటి కాల్పులు జరగలేదు. అలాగే అక్కడ కాల్పులు జరపాలని ఎటువంటి ఆదేశాలు కూడా ఇవ్వలేదు." "ఝార్ఖండ్‌లో విద్యార్థుల గొంతుకలు వారికి వినిపించడం లేదా నా సమాచారం ప్రకారం, అక్కడ ముళ్ల కంచెలను వారి సూచన మేరకే ఏర్పాటు చేశారు. ఎందుకంటే అక్కడ ప్రభుత్వాన్ని నడుపుతున్న పార్టీ వారి ఇండీ కూటమిలో అంతర్భాగమే కదా. అక్కడ విద్యార్థుల ఆవేదన వారికి వినిపించడం లేదా? రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలు, దేశ భవిష్యత్తు లేదా దేశ పురోగతి పట్ల వారికి ఎలాంటి నిజమైన శ్రద్ధ లేదని స్పష్టం చేస్తున్నాయి. వారి చర్యలు ఎప్పుడూ అరాచకాన్ని సృష్టించడం, ప్రతికూల రాజకీయాలు చేయడం, బాధ్యతారహితమైన ప్రతిపక్ష పాత్ర పోషించడం వరకే పరిమితమయ్యాయి. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను." అని కేంద్ర మంత్రి జేపీ నడ్డా అన్నారు.

**రాహుల్ గాంధీ పారిపోవద్దని నేను కోరుతున్నాను : రిజిజు**

పార్లమెంటులో నెలకొన్న ప్రతిష్టంభన వేళ విద్యార్థుల నిరసనలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం మరోసారి స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇచ్చే సమాధానాన్ని వినే ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎంపీ, లోక్?సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విలేకరుల సమావేశంపై స్పందిస్తూ రిజిజు ఈమేరకు వ్యాఖ్యానించారు. "నీట్ విషయంలో విద్యార్థుల నిరసనలపై చర్చించడానికి ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని నేను ఇప్పటికే స్పష్టంగా చెప్పాను. పార్లమెంటులో పూర్తి స్థాయి సమాధానం ఇవ్వడానికి హోం మంత్రి అమిత్ షా సంసిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్?లో చర్చ, హోం మంత్రి సమాధానం కోసం రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారు. మేము దానికి సిద్ధంగా ఉన్నాం. చర్చ నుంచి ఎవరు పారిపోతారో ఇప్పుడు చూద్దాం. విద్యార్థుల నిరసనలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అమిత్ షా గారి సమాధానాన్ని వినే ధైర్యం కాంగ్రెస్‌కు ఉందా లేక వారు పారిపోతారా అనేది ఇప్పుడు తేలుతుంది" "మీరు (రాహుల్ గాంధీ) ఆరోపణలు చేసి పారిపోతారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైన పద్ధతి కాదు. మీరు దీన్ని ఎదుర్కోవాలి. కాంగ్రెస్ కోరుకున్నంత సేపు చర్చించడానికి, సమాధానం ఇవ్వడానికి హోం మంత్రి సిద్ధంగా ఉన్నారు. రాహుల్ గాంధీ పారిపోవద్దని నేను కోరుతున్నాను. సాకులు చెప్పాల్సిన అవసరం లేదు. ప్రధాన మంత్రి నుంచి సమాధానం కోరడం లేదా క్షమాపణ చెప్పాలని పట్టుబట్టడం కేవలం నాటకం. మేము లోక్‌సభలో సూటిగా చర్చ జరగాలని కోరుకుంటున్నాం. రాహుల్ గాంధీ దీని నుంచి పారిపోలేరు. చర్చను డిమాండ్ చేసి పారిపోవడం పిరికివాడి లక్షణం. స్పీకర్ ఎప్పుడు సమయం కేటాయిస్తే అప్పుడు అది మంగళ, బుధవారం చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. కాంగ్రెస్ పార్టీ పారిపోకూడదు." అని కిరణ్ రిజిజు అన్నారు.

## 6 వేల కిలోమీటర్లు ప్రయాణించి చైనాను తాకిన ప్రచండ టైఫూన్ 'డాల్ఫిన్'...

ఈ ఏడాది చైనాను తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్ 'డాల్ఫిన్' తూర్పు తీర ప్రాంతంలో ప్రళయం సృష్టిస్తోంది. ఆదివారం సాయంత్రం తీరం దాటిన ఈ టైఫూన్ కారణంగా భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు 10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. టైఫూన్ ప్రభావంతో రవాణా, పర్యాటక రంగాలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఆదివారం సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో జెజియాంగ్ ప్రావిన్స్‌లోని యుహువాన్ నగరం సమీపంలో డాల్ఫిన్ టైఫూన్ తీరాన్ని తాకింది. ఆ సమయంలో గంటకు 151 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీచాయి. గంట వ్యవధిలోనే సమీపంలోని వెన్‌జౌ నగరం వద్ద రెండోసారి తీరం దాటింది. దీంతో అధికారులు దేశంలోనే అత్యున్నత స్థాయి 'రెడ్ అలర్ట్' జారీ చేశారు. టైఫూన్ తీరం దాటినప్పటికీ, దాని ప్రభావం కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు చేపట్టిన సహాయక చర్యలు మునుపెన్నడూ లేనంత భారీ స్థాయిలో ఉన్నాయి. ఒక్క వెన్‌జౌ నగరంలోనే 9 లక్షల మందిని, తైజౌలో 3.90 లక్షల మందిని, ఫుజియాన్ ప్రావిన్స్‌లో 1.67 లక్షల మందిని, షాంఘైలో 2.15 లక్షల మందికి పైగా ప్రజలను లోతట్టు ప్రాంతాల నుంచి ఖాళీ చేయించారు. ఒక్క వెన్‌జౌ నగరంలోనే 1,500 అత్యవసర పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. టైఫూన్ కారణంగా రవాణా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైంది. ఒక్క షాంఘైలోనే సుమారు 1,500 విమాన సర్వీసులు రద్దయ్యాయి. హ్యాంగ్‌జౌ విమానాశ్రయంలోనూ వందలాది విమానాలు నిలిచిపోయాయి. జెజియాంగ్ ప్రావిన్స్‌లో 686 రోడ్డు మార్గాలు, 658 రైలు సర్వీసులను నిలిపివేశారు. పోర్టులు, ఫెర్రీ సేవలు కూడా మూతపడ్డాయి. షాంఘైలోని ప్రఖ్యాత లెగోలాండ్ రిసార్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు. అలాగే, 234 ప్రధాన పర్యాటక కేంద్రాలను మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.